




# నవతరం

హైదరాబాద్ | ఆదివారం, జూన్ 7, 2026 | సంపుటి:13 | సంచిక :12 | పేజీలు:4 | వెల:5


## తమిళ రాజకీయాల్లో అన్నామలై సంచలనం.. రికార్డుస్థాయిలో సభ్యత్వాలు

- బీజేపీకి అన్నామలై అధికారిక రాజీనామా
- 'వి ద లీడర్స్' ఉద్యమం ప్రారంభం
- 24 గంటల్లోనే 14 లక్షల సభ్యత్వాలు
- వారసత్వ, కల్ట్ రాజకీయాలకు స్వస్తి
- లోక్‌సభ ఎన్నికల్లో పోటీయే లక్ష్యం



## కోటిచెరువు భూమిని వెంటనే వెనక్కివ్వు: పవన్ కల్యాణ్‌పై కవిత ఫైర్

- కోటి చెరువు శిఖం భూమిని పవన్ కబ్జా చేశారన్న కవిత
- తెలంగాణ ప్రభుత్వానికి భూమిని అప్పగించాలని డిమాండ్
- తెలంగాణ కచ్చితంగా తమ జాగీరేనని వ్యాఖ్య



## అమెరికాలో తెలంగాణ యువకుడి కాల్చివేత

- అన్సుల్ పిజ్జా డెలివరీ చేస్తుండగా దుండగుల కాల్పులు
- నార్త్ ఫిలడెల్ఫియాలో ఘటన
- మృతుడిని మేడ్చల్ జిల్లా వాసిగా గుర్తింపు



### టీచర్లు లేని స్కూల్, స్మార్ట్ ట్రాఫిక్

# ఏపీ కోసం రష్యాలో నారా లోకేష్ కీలక భేటీలు

- ఏపీ యువత భవిష్యత్తే లక్ష్యం.. రష్యాలో మంత్రి నారా లోకేష్ కీలక భేటీలు
- సంక్షోభంలోనూ అవకాశాలు సృష్టించడమే నాయకత్వమన్న లోకేష్
- ప్రవాస భారతీయులు ఏపీ బ్రాండ్ అంబాసిడర్లుగా మారి అభివృద్ధిలో భాగం కావాలని పిలుపు
- అమరావతి, విశాఖలో స్మార్ట్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ కోసం యాండెక్స్ సంస్థతో కీలక చర్చలు
- టీచర్లు లేని వినూత్న 'స్కూల్ 21'ను సందర్శించి, విద్యా విధానాలపై అధ్యయనం



"సంక్షోభంలోనూ అవకాశాలను సృష్టించడమే అసలైన నాయకత్వం. ఆంధ్రప్రదేశ్ యువతకు ఉజ్వల భవిష్యత్తును అందించే అవకాశాలను సృష్టించేందుకే నేను రష్యాలో పర్యటిస్తున్నాను," అని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. తన రష్యా పర్యటనలో ఐదో రోజు ఆయన మాస్కోలో ప్రవాస భారతీయులతో సమావేశమయ్యారు. పెట్టుబడుల ఆకర్షణ, వినూత్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఏపీకి తీసుకురావడమే లక్ష్యంగా పలు సంస్థల ప్రతినిధులతో వరుస భేటీలు నిర్వహించారు.

**ప్రవాస భారతీయులతో ఆత్మీయ సమావేశం**

మాస్కోలోని భారత రాయబార కార్యాలయంలో జరిగిన ప్రవాస భారతీయుల (డయాస్పోరా) సమావేశంలో లోకేష్ ఉద్విగ్నభరితంగా ప్రసంగించారు. "మీరు భారతదేశాన్ని విడిచి వచ్చినా, భారతదేశం మిమ్మల్ని ఎప్పటికీ విడిచిపెట్టదు. మాతృభూమికి వేల కిలోమీటర్ల దూరంలో ఉన్నా, మన సంస్కృతి, సంప్రదాయాలను

(మిగతా 2వ పేజీలో)



# టీడీపీ రాజ్యసభ అభ్యర్థులు వీరే... అధికారికంగా ప్రకటించిన చంద్రబాబు

- తెలుగుదేశం పార్టీ రాజ్యసభ అభ్యర్థుల ప్రకటన
- ముగ్గురి పేర్లను ఖరారు చేసిన టీడీపీ నాయకత్వం
- సానా సతీష్, భాష్యం రామకృష్ణ, చింతకాయల విజయ్‌లకు అవకాశం
- అభ్యర్థులను అధికారికంగా ప్రకటించిన చంద్రబాబు

తెలుగుదేశం పార్టీ (టీడీపీ) తమ రాజ్యసభ అభ్యర్థులను ఖరారు చేసింది. ముగ్గురు అభ్యర్థులతో కూడిన జాబితాను పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్ర బాబు శనివారం అధికారికంగా విడుదల చేశారు. జూన్ 18న జరగనున్న రాజ్యసభ ఎన్నికల్లో పార్టీ తరఫున సానా సతీష్, భాష్యం రామకృష్ణ, చింతకాయల విజయ్ బరిలో నిలవనున్నారు. వివరాల్లోకి వెళ్తే, రాజ్యసభ అభ్యర్థులుగా పారిశ్రామికవేత్త సానా సతీష్, ప్రముఖ విద్యావేత్త, భాష్యం విద్యాసంస్థల అధినేత రామకృష్ణ, పార్టీ సోషల్ మీడియా విభాగం ముఖ్య నేతగా ఉన్న చింతకాయల విజయ్‌లను ఎంపిక చేసినట్లు పార్టీ ప్రకటించింది. రానున్న ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థుల ఎంపికపై కొంతకాలంగా పార్టీ వర్గాల్లో చర్చలు జరగ్గా, చివరికి అధిష్టానం ఈ ముగ్గురి పేర్లను ఖరారు చేసింది. ఈ ముగ్గురిని చంద్రబాబు ఇవాళ తన క్యాంపు కార్యాలయానికి పిలిపించి స్వయంగా బి-ఫారాలు అందజేశారు. వారు సోమవారం నాడు నామినేషన్లు దాఖలు చేయనున్నారు. ఈ మేరకు మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయం నుంచి అధికారికంగా పత్రికా ప్రకటన వెలువడింది. కాగా, ఏపీలో నాలుగు రాజ్యసభ స్థానాలు ఖాళీ అవడం తెలిసిందే. కూటమి పొత్తు ధర్మం ప్రకారం నాలుగు స్థానాల్లో ఒకటి జనసేనకు కేటాయించగా, తమ అభ్యర్థిగా జనసేన పార్టీ లింగమనేని రమేష్ పేరును ఖరారు చేయడం తెలిసిందే.



## విదేశీ శక్తుల చేతుల్లో కీలుబొమ్మలు కావద్దు.. భారత యువతకు నితిన్ నబిన్ పిలుపు!

- భారతీయ యువత ఎవరి మాటలకు లొంగబోదన్న నితిన్ నబిన్
- యువతను ప్రభావితం చేసేందుకు కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయని విమర్శలు
- దేశ పురోగతి యువత కష్టపడే తత్వంపైనే ఆధారపడి ఉందన్న బీజేపీ చీఫ్
- దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపు

### పేదలు చెరువులను ఆక్రమిస్తే అర్థముంది.. ధనికులు కూడా

# చెరువులను కబ్జా చేస్తే ఏమనాలి?: సీఎం రేవంత్

- ప్రభుత్వ ఆస్తులు, జల వనరుల పరిరక్షణకే హైడ్రా ఏర్పాటు అని వెల్లడి
- యువతలో డ్రగ్స్ మహమ్మారిని అరికట్టేందుకు ఈగిల్ ఫోర్స్
- రాష్ట్రంలో మరో 5,000 పోలీసు ఉద్యోగాలకు త్వరలో నోటిఫికేషన్
- హైడ్రా ద్వారా రూ.1 లక్ష కోట్లకు పైగా ఆస్తులను కాపాడినట్లు వెల్లడి



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన హైడ్రా, ఈగిల్ ఫోర్స్ విభాగాలు నేడు దేశవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ, మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా ఈ ఏజెన్సీలు పనిచేస్తున్నాయని ఆయన స్పష్టం చేశారు. శనివారం బెంగళూరులో నిర్వహించిన 'ది హిందూ హడిల్' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ అంశాలపై ప్రసంగించారు. చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూములను అక్రమ కట్టడాల నుంచి కాపాడేందుకు 2024 జులైలో హైడ్రా (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ ఏజెన్సీ)ను ఏర్పాటు చేసినట్లు ముఖ్యమంత్రి వివరించారు. సీనియర్ ఐపీఎస్ అధికారుల నేతృత్వంలో, రిటైర్డ్ ఆర్మీ సిబ్బందితో కలిపి సుమారు 3,000 మంది సిబ్బందితో పనిచేస్తున్న ఈ ఏజెన్సీ, ఇప్పటివరకు రూ. 1 లక్ష కోట్లకు పైగా విలువైన ప్రభుత్వ ఆస్తులను

(మిగతా 2వ పేజీలో)



## ఏపీ సీఎం చంద్రబాబుతో రేవంత్‌రెడ్డి కుమ్మక్కయ్యారు: హరీశ్

- సాగునీటి ప్రాజెక్టులపై తమను విమర్శించే హక్కు రేవంత్ కు లేదన్న హరీశ్
- కాంగ్రెస్ ప్రభుత్వం పాలమూరుకు చేసిందేమీ లేదని వ్యాఖ్య
- ఈ ఏడాది 75% కృష్ణా నీటిని ఏపీ వాడుకుందని ఆరోపణ

పాలమూరు ప్రాజెక్టు సందర్శనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన విమర్శలకు బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు గట్టి కౌంటర్ ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డివి "మతిలేని మాటలు" అంటూ ఆయన తీవ్రస్థాయిలో దుయ్యబట్టారు. నేడు ఓ న్యూస్ ఛానల్‌తో మాట్లాడిన హరీశ్ రావు...బీఆర్ఎస్ చేపట్టబోయే పాదయాత్ర భయంతోనే సీఎం రేవంత్ రెడ్డికి నిద్ర కరువైందని, సాగునీటి ప్రాజెక్టులపై తమను విమర్శించే నైతిక హక్కు ఆయనకు లేదని స్పష్టం చేశారు. "అధికారంలోకి వచ్చి

(మిగతా 2వ పేజీలో)

## టీచర్లు లేని స్కూల్, స్మార్ట్ ట్రాఫిక్

# ఏపీ కోసం రష్యాలో నారా లోకేష్ కీలక భేటీలు

గుండెల్లో మోస్తున్న మీ విజయాలు దేశ ప్రతిష్టను ఇనుమడింపజేస్తున్నాయి" అని ఆయన ప్రశంసించారు. భారత్-రష్యా బంధం అత్యంత విశ్వసనీయమైనదని, ప్రధాని నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు పుతిన్ నాయకత్వంలో ఈ స్నేహం మరింత బలపడిందని అన్నారు. అంతర్జాతీయ వేదికపై ప్రధాని మోదీ దేశ కీర్తిప్రతిష్టలను చారిత్రక శిఖరాలకు చేర్చారని కొనియాడారు.

**అభివృద్ధి ప్రయాణంలో భాగస్వాములు కండి**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని లోకేష్ వివరించారు. "యువ జనాభా, సుదీర్ఘ తీరప్రాంతం, ఆధునిక ఓడరేవులు మన బలం. పెట్టుబడులను ఆకర్షించి, వాటిని యువతకు ఉపాధిగా మార్చడమే మా ప్రభుత్వ లక్ష్యం," అని ఆయన తెలిపారు. గత రెండేళ్లలో ఏపీ పెట్టుబడులకు స్వర్గధామంగా మారిందని, రెన్యూవబుల్ ఎనర్జీ నుంచి ఏరోస్పేస్ వరకు అనేక రంగాల్లో పెట్టుబడులు వస్తున్నాయని పేర్కొన్నారు. "మీరంతా ఏపీకి బ్రాండ్ అంబాసిడర్లుగా మారి, రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలి. ఒక్క పెట్టుబడి తీసుకురండి, యువతకు ఉద్యోగాలివ్వండి. మీకు ఏ సమస్య వచ్చినా ఏపీఎన్నార్టీ అండగా ఉంటుంది, ఆ బాధ్యత నాది," అని లోకేష్ భరోసా ఇచ్చారు. బలమైన భారత్ కోసం 'నమో' (నరేంద్ర మోదీ) అయితే, బలమైన ఆంధ్రప్రదేశ్ కోసం 'నమో' (నాయుడు-మోదీ) కలయిక పనిచేస్తోందని ఆయన అభివర్ణించారు.

**అమరావతి, విశాఖకు స్మార్ట్ ట్రాఫిక్ సొబగులు**

పర్యటనలో భాగంగా, రష్యాకు చెందిన ప్రముఖ టెక్నాలజీ సంస్థ యాండెక్స్ (ఖఅసవఇ) ఉన్నతస్థాయి ప్రతినిధులతో లోకేష్ సమావేశమయ్యారు. అమరావతి, విశాఖపట్నం నగరాల్లో స్మార్ట్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్స్, ప్రిడిక్టివ్ ట్రాన్సిట్ షెడ్యూలింగ్, కంప్యూటరైజ్డ్ పబ్లిక్ సేఫ్టీ అనలిటిక్స్ అమలుపై చర్చించారు. లాస్ట్-మైల్ రవాణా ఖర్చులను తగ్గించేందుకు యాండెక్స్ అటానమస్ వాహనాలు, ప్రిడిక్టివ్ రూటింగ్ సాఫ్ట్‌వేర్‌ను వినియోగించుకునే అవకాశాలను అధ్యయనం చేయాలని సూచించారు.

**విశాఖ కేంద్రంగా ఫార్మా ఎగుమతులు**

విశాఖపట్నాన్ని రష్యా, కామన్వెల్త్ ఆఫ్ ఇండిపెండెంట్ స్టేట్స్ మార్కెట్లకు ఎగుమతుల హబ్‌గా మార్చడమే లక్ష్యమని లోకేష్ తెలిపారు. మాస్కోలో ఆర్ఎంఎం ఫార్మా డైరెక్టర్ ముఖేష్ కుమార్‌తో భేటీ సందర్భంగా, విశాఖలో ఆ సంస్థ నిర్మిస్తున్న యూనిట్ పనులను వేగవంతం చేయాలని కోరారు. విశాఖలో రూ.200 కోట్ల వ్యయంతో, 300 మందికి ఉపాధి కల్పించేలా తమ యూనిట్ నిర్మాణం జరుగుతోందని, 2027 మార్చి నాటికి వాణిజ్య ఉత్పత్తి



ప్రారంభిస్తామని ముఖేష్ కుమార్ వివరించారు.

**టీచర్లు లేని 'స్కూల్ 21' పై ఆసక్తి**

ఈ పర్యటనలో మరో ముఖ్యమైన ఘట్టం, మాస్కోలోని వినూత్న పాఠశాల 'స్కూల్ 21'ను సందర్శించడం. స్బేర్ బ్యాంక్ ఆధ్వర్యంలో నడిచే ఈ పాఠశాలలో ఉపాధ్యాయులు, అధికారిక తరగతులు ఉండవు. విద్యార్థులు ప్రాజెక్ట్ ఆధారిత పనుల ద్వారా ఒకరి నుంచి ఒకరు నేర్చుకుంటారు. ఇక్కడ ప్రవేశానికి గత విద్యార్హతలతో సంబంధం లేకుండా, సమస్య పరిష్కార నైపుణ్యాల ఆధారంగా ఎంపిక చేస్తారు. ఈ విద్యా విధానంపై లోకేష్ ప్రత్యేక ఆసక్తి కనబరిచారు. నిర్వాహకులు, విద్యార్థులతో మాట్లాడి, అక్కడి పద్ధతులను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఏపీలో విద్యా సంస్కరణలకు ఈ మోడల్ ఎంతవరకు ఉపయోగపడుతుందనే కోణంలో అధ్యయనం చేశారు. మొత్తం మీద, మంత్రి లోకేష్ రష్యా పర్యటన కేవలం పెట్టుబడులకే పరిమితం కాకుండా, విద్య, సాంకేతికత, నగరాభివృద్ధి వంటి కీలక రంగాల్లో నూతన భాగస్వామ్యాలను నిర్మించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ చిత్రపటాన్ని మార్చే దిశగా సాగుతోంది. ఈ సమావేశంలో లోకేష్ వెంట ఎంపీ లావు కృష్ణదేవరాయలు, మాస్కోలోని భారత రాయబారి వినయ్ కుమార్ పాల్గొన్నారు.

## కోటిచెరువు భూమిని
## వెంటనే వెనక్కివ్వు: పవన్ కల్యాణ్‌పై కవిత ఫైర్

**కోటి చెరువు శిఖం భూమిని పవన్ కబ్జా చేశారన్న కవిత**

**తెలంగాణ ప్రభుత్వానికి భూమిని అప్పగించాలని డిమాండ్**

**తెలంగాణ కచ్చితంగా తమ జాగీరేనని వ్యాఖ్య**



తెలంగాణ రాజకీయాల్లో భూకబ్జాల వ్యవహారం ఇప్పుడు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వర్సెస్ కవితగా మారి సరికొత్త వివాదానికి తెరలేపింది. హైదరాబాద్‌లోని 'కోటిచెరువు' శిఖం భూమిని పవన్ కల్యాణ్ కబ్జా చేశారంటూ టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత సంచలన ఆరోపణలు చేశారు. జూబ్లీహిల్స్‌లోని పార్టీ ఆఫీస్‌లో జరిగిన ప్రెస్ మీట్‌లో ఆమె మాట్లాడుతూ.. పవన్ గనుక ఆ భూమిని ఆక్రమించలేదని చెబితే, వెంటనే ఆ స్థలాన్ని తెలంగాణ ప్రభుత్వానికి అప్పగించి, అక్కడి నిర్మాణాలను, మట్టిని తొలగించాలని డిమాండ్ చేశారు. నీటిపారుదల శాఖ రికార్డుల ప్రకారం ఆ 10 ఎకరాల భూమి పూర్తిగా 'శిఖం' (ప్రభుత్వ) భూమి అని కవిత స్పష్టం చేశారు. కానీ రిజిస్ట్రేషన్ సమయంలో కేవలం 3 ఎకరాలను మాత్రమే శిఖం భూమిగా చూపి, మిగిలిన 7 ఎకరాలను 'మాగాణి' (ప్రైవేట్) భూమిగా మార్చేశారని.. ఇది స్పష్టమైన నిబంధనల ఉల్లంఘనే అని ఆమె ఎండగట్టారు. ఇటీవల పవన్ చేసిన "తెలంగాణ మీ అబ్బ సొత్తా.. మీ జాగీరా?" అనే వ్యాఖ్యలపై కవిత అత్యంత ఘాటుగా స్పందించారు. "అవును, ఇది కచ్చితంగా మా జాగీరే! 1,200 మంది అమరవీరుల త్యాగాల పునాదుల మీద ఏర్పడిన తెలంగాణ ఇది. ఇది తెలంగాణ ప్రజల సొత్తు, ఎవరి ముత్తాతలదో కాదు" అని కవిత ప్రతిస్పందించారు. ఆంధ్రప్రదేశ్‌లో రాజధానిని కూడా నిర్మించలేకపోయిన పవన్.. ఇప్పుడు తెలంగాణలో కేవలం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణలో బీజేపీకి సరైన స్థానిక నాయకులు లేకపోవడం వల్లే పవన్‌ను వాడుకుంటున్నారని విమర్శించారు. ప్రజా గాయకుడు గద్దర్‌కు తాను కారు కొనిచ్చి సాయం చేశానన్న పవన్ వ్యాఖ్యలను కూడా కవిత తప్పుబట్టారు. నైజాం ఏరియా నుంచి తన సినిమాల ద్వారా కోట్లాది రూపాయల రెవెన్యూ సంపాదిస్తున్న పవన్.. ఇక్కడి జానపద కళాకారులను గానీ, చిన్న నిర్మాణాత్మక శక్తులను గానీ ఎప్పుడైనా ఆదుకున్నారా? అని ప్రశ్నించారు. పైగా జానపద కళాకారుల ట్యూన్లను వాడుకుంటూ వారికి కనీస గుర్తింపు ఇవ్వడం లేదని ఆరోపించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా కవిత తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా ఆమె ఒక ఆసక్తికరమైన పోలికను తెరపైకి తెచ్చారు. "అప్పట్లో K.T.R (కేసీఆర్, టి. హరీశ్ రావు, రామారావు (కల్వకుంట్ల తారకరామారావు) పాలన అనుకుంటే.. ఇప్పుడు కూడా నడుస్తోంది KTR (కొండారెడ్డి, తిరుపతి రెడ్డి, రేవంత్ రెడ్డి) పాలనే" అంటూ వ్యంగ్యంగా కామెంట్ చేశారు. గతంలో దోపిడీకి కిటికీలు తెరిస్తే... ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏకంగా తలుపులే బార్లా తెరిచిందని ఆరోపించారు. ప్రభుత్వ భూములను ఇలాగే అమ్మేసుకుంటూ పోతే రాబోయే తరాలకు ఏమీ మిగలదని, ఈ ల్యాండ్ స్కామ్‌లన్నింటినీ తాము త్వరలోనే బయటపెడతామని కవిత హెచ్చరించారు.

## అమెరికాలో తెలంగాణ యువకుడి కాల్చివేత

**అన్షుల్ పిజ్జా డెలివరీ చేస్తుండగా దుండగుల కాల్పులు**

**నార్త్ ఫిలడెల్ఫియాలో ఘటన**

**మృతుడిని మేడ్చల్ జిల్లా వాసిగా గుర్తింపు**

ఉపాధి నిమిత్తం అమెరికా వెళ్లిన తెలంగాణకు చెందిన ఓ యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. నార్త్ ఫిలడెల్ఫియాలో పిజ్జా డెలివరీ చేస్తుండగా గుర్తుతెలియని దుండగులు జరిపిన కాల్పుల్లో అతడు ప్రాణాలు కోల్పోయాడు. మృతుడిని మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా గుండ్లపోచంపల్లికి చెందిన కుంచ అన్షుల్‌గా గుర్తించారు. వివరాల్లోకి వెళ్తే, అన్షుల్ అమెరికాలో పిజ్జా డెలివరీ బాయ్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఎప్పటిలాగే విధుల్లో భాగంగా పిజ్జా డెలివరీ చేసేందుకు వెళ్లగా, దుండగులు అతడిపై కాల్పులు జరిపారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన అన్షుల్ అక్కడికక్కడే మృతి చెందాడు. అన్షుల్ మరణవార్త విన్న అతడి కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. తమ కుమారుడి మృతదేహాన్ని వీలైనంత త్వరగా స్వదేశానికి రప్పించేలా ప్రభుత్వం చొరవ చూపాలని వారు అధికారులను వేడుకుంటున్నారు.

## ఏపీ సీఎం చంద్రబాబుతో
## రేవంత్ రెడ్డి కుమ్మక్కయ్యారు: హరీశ్

రెండున్నరేళ్లు దాటుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పాలమూరుకు చేసిందేమీ లేదు. సీఎం రేవంత్ రెడ్డి ఏపీ సీఎం చంద్రబాబుతో కుమ్మక్కై తెలంగాణకు తీవ్ర ద్రోహం చేస్తున్నారు. అందుకే ఈ ఏడాది ఆంధ్రప్రదేశ్ 75 శాతం కృష్ణా నీటిని వాడుకుంటే, తెలంగాణ కేవలం 25 శాతానికే పరిమితమైంది" అని హరీశ్ రావు ఆరోపించారు. ఈ వైఫల్యానికి గానూ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు వెంటనే క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో పాలమూరు పరిధిలో 10 లక్షల ఎకరాలకు సాగునీరు అందించామని గుర్తుచేశారు. పాలమూరు రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా మోసం చేసిందని, రాబోయే రోజుల్లో కొడంగల్‌లో రేవంత్ రెడ్డిని మళ్లీ ఓడించి, పాలమూరు గడ్డపై గులాబీ జెండా ఎగరేస్తామని హరీశ్ రావు ధీమా వ్యక్తం చేశారు.

## గల్ఫ్‌లో తీవ్ర ఉద్రిక్తత.. బహ్రెయిన్, కువైట్‌లపై
## ఇరాన్ క్షిపణుల దాడి, అమెరికా ప్రతిదాడి

**బహ్రెయిన్, కువైట్‌లపై ఇరాన్ క్షిపణులు, డ్రోన్లతో దాడి**

**ఇరాన్ క్షిపణులను విజయవంతంగా అడ్డుకున్న అమెరికా దళాలు**

**ప్రతీకారంగా ఇరాన్ రాడార్ కేంద్రాలపై యూఎస్ వైమానిక దాడులు**

**అమెరికా స్థావరాన్ని లక్ష్యంగా చేసుకున్నామని ఇరాన్ ప్రకటన**

**ఇరాన్ చర్యలను తీవ్రంగా ఖండించిన గల్ఫ్ దేశాలు**

గల్ఫ్ ప్రాంతంలో ఉద్రిక్తతలు మరోసారి పరాకాష్టకు చేరుకున్నాయి. అమెరికా మిత్రదేశాలైన బహ్రెయిన్, కువైట్‌లే లక్ష్యంగా ఇరాన్ బాలిస్టిక్ క్షిపణులు, డ్రోన్లతో దాడులకు తెగబడింది. ఈ దాడులను అమెరికా బలగాలు సమర్థవంతంగా తిప్పికొట్టడమే కాకుండా, ప్రతీకారంగా ఇరాన్‌లోని రాడార్ కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని దాడులు నిర్వహించాయి. కొంతకాలంగా కొనసాగుతున్న కాల్పుల విరమణ ప్రయత్నాలకు ఈ తాజా పరిణామాలు గట్టి ఎదురుదెబ్బగా పరిణమించాయి. అమెరికా సెంట్రల్ కమాండ్ కథనం ప్రకారం.. హోర్ముజ్ జలసంధిలో నాలుగు ఇరాన్ డ్రోన్‌లను కూల్చివేసిన కొద్ది గంటల్లోనే ఈ క్షిపణుల దాడి చోటుచేసుకుంది. బహ్రెయిన్, కువైట్‌ల వైపు ఇరాన్ మొత్తం ఏడు బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించగా, వాటిలో ఆరింటిని తమ గగనతల రక్షణ వ్యవస్థలు అడ్డుకున్నాయని, ఏడో క్షిపణి లక్ష్యాన్ని చేరలేదని అమెరికా వెల్లడించింది. బహ్రెయిన్‌లోని అమెరికా 5వ ఫ్లీట్ ప్రధాన కార్యాలయం సహా ఇతర సైనిక స్థావరాలపై దాడులు చేశామన్న ఇరాన్ వాదనలను అమెరికా తోసిపుచ్చింది. తమ సిబ్బందికి ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని ఈ సందర్భంగా స్పష్టం చేసింది.

## విదేశీ శక్తుల చేతుల్లో
# కీలుబొమ్మలు కావద్దు..
## భారత యువతకు నితిన్ నబిన్ పిలుపు!

**భారతీయ యువత ఎవరి మాటలకు లొంగబోదన్న నితిన్ నబిన్**

**యువతను ప్రభావితం చేసేందుకు కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయని విమర్శలు**

**దేశ పురోగతి యువత కష్టపడే తత్వంపైనే ఆధారపడి ఉందన్న బీజేపీ చీఫ్**

**దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపు**

భారత యువత విదేశాల్లో కూర్చున్న కొందరు వ్యక్తుల చేతుల్లో కీలుబొమ్మలుగా మారిందని, వారు ఎవరి మాటలకూ లొంగరని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ పేర్కొన్నారు. ప్రతికూల రాజకీయాలకు యువత దూరంగా ఉంటూ, సానుకూల దృక్పథంతో దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నీట్-యూజీ , సీబీఎస్ఈ పరీక్షల్లో జరిగిన అక్రమాలపై ఢిల్లీలో కాక్రోచ్ జనతా పార్టీ (జజీపీ) నిర్వహించిన భారీ నిరసనల నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఝార్ఖండ్ రాజధాని రాంచీలో శనివారం జరిగిన 'మేధావుల సదస్సు' లో నితిన్ నబిన్ ప్రసంగించారు. విదేశీ గడ్డపై నుంచి డిజిటల్ క్యాంపెయిన్ల ద్వారా భారతీయ యువతను ప్రభావితం చేసేందుకు కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయని ఆయన మండిపడ్డారు. "విదేశాల్లో కూర్చుని తామే భారత యువతకు దిశా నిర్దేశం చేయగలమని, వారిని కీలుబొమ్మలుగా మార్చవచ్చని కొందరు భావిస్తున్నారు. కానీ, భారత యువత గ్రామాల్లోని రైతుల మధ్య, కోచింగ్ సెంటర్లలో, కాలేజీ క్యాంపస్‌లలో నివసిస్తున్నారు. కొంతమంది స్వార్థ ప్రయోజనాల కోసం వారు కీలుబొమ్మలుగా మారడానికి సిద్ధంగా లేరు" అని ఆయన ఉద్ఘాటించారు.

**ప్రజాస్వామ్య నిరసనలు ఒకే.. కానీ..**

దేశ పురోగతి యువత కష్టపడే తత్వంపైనే ఆధారపడి ఉందన్న నబిన్.. వారిని ప్రతికూల రాజకీయాల్లోకి లాగాలని చూస్తున్న శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసనలు తెలిపే హక్కు అందరికీ ఉందని, అయితే ప్రజాస్వామ్య ప్రమాణాలను కాలరాసే ప్రయత్నాలను సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. సోషల్ మీడియా వేదికలను దేశాభివృద్ధికి ఉపయోగించాలి తప్ప, సమాజంలో అలజడులు సృష్టించడానికి కాదని హితవు పలికారు. అమెరికా నుంచి తిరిగి వచ్చిన పొలిటికల్ సెటైరిస్ట్ అభిజీత్ దిప్కే స్థాపించిన 'కాక్రోచ్ జనతా పార్టీ'కి సోషల్ మీడియాలో మిలియన్ల కొద్దీ ఫాలోవర్లు ఉన్నారు. ఈ సంస్థ ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద భారీ నిరసన కార్యక్రమం జరిగింది. పరీక్షల అక్రమాలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ నిరసనల వేడి దేశవ్యాప్తంగా రాజకీయ చర్చకు దారితీసిన తరుణంలో.. బీజేపీ జాతీయ అధ్యక్షుడి వ్యాఖ్యలు జాతీయ స్థాయిలో చర్చనీయాంశంగా మారాయి.



**పేదలు చెరువులను ఆక్రమిస్తే అర్థముంది.. ధనికులు కూడా**

# చెరువులను కబ్జా చేస్తే ఏమనాలి?: సీఎం రేవంత్

కాపాడిందని తెలిపారు. "గతంలో పలుకుబడి ఉన్నవారు విల్లాలు, ఫామ్‌హౌస్‌ల కోసం జలవనరులను కబ్జా చేసేవారు. ఇప్పుడు ఆ సాహసం ఎవరూ చేయడం లేదు" అని రేవంత్ రెడ్డి వివరించారు. పేదలు చెరువులను కబ్జా చేస్తే అర్థముంది.. కానీ ధనికులు కూడా చెరువులను ఆక్రమిస్తే ఏమనాలి? అంటూ వ్యాఖ్యానించారు. అదే సమయంలో, యువతను లక్ష్యంగా చేసుకున్న డ్రగ్స్ మహమ్మారిని అరికట్టేందుకు ఏర్పాటు చేసిన ఈగిల్ ఫోర్స్ పనితీరును ఆయన ప్రశంసించారు. దేశంలోనే అత్యంత సమర్థవంతమైన యాంటీ-నార్కోటిక్స్ విభాగాల్లో ఇది ఒకటిగా నిలిచిందని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం గత 15 నెలల్లో కాలంలోనే 67,000 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిందని, త్వరలోనే మరో 5,000 పోలీసు ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారు. రైతు రుణమాఫీ, మహిళా స్వయం సహాయక బృందాలకు ప్రోత్సాహం, నైపుణ్యాభివృద్ధి వంటి కీలక కార్యక్రమాలను కూడా ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఎలక్ట్రిక్ వాహనాలకు పన్ను మినహాయింపు కల్పించామని, తద్వారా ప్రభుత్వ రాబడి తగ్గినా పర్యావరణ హితానికి తాము ప్రాధాన్యత ఇస్తున్నామని ఆయన వెల్లడించారు.

# మోదీ ఇచ్చిన వజ్రాన్ని సొంతం చేసుకోలేకపోయిన జిల్ బైడెన్.. ఆత్మకథలో ఆసక్తికర విషయాల వెల్లడి

**ప్రధాని మోదీ బహూకరించిన ల్యాబ్-గ్రోన్ వజ్రంపై జిల్ బైడెన్ ఆసక్తి**

**యూఎస్ నిబంధనల ప్రకారం వజ్రం ప్రభుత్వ సొత్తుగా గుర్తింపు**

**మోదీ చెప్పిన ధర కంటే అమెరికా అధికారులు కట్టిన విలువే ఎక్కువ**

**ధర భారీగా ఉండటంతో సొంతం చేసుకోలేకపోయిన మాజీ ఫస్ట్ లేడీ**

**అధికారిక ఈవెంట్లలో ధరించి, వైట్ హౌస్ వీడాక తిరిగి ప్రభుత్వానికి అప్పగింత**

భారత ప్రధాని నరేంద్ర మోదీ గతంలో తనకు బహూకరించిన ఒక అరుదైన వజ్రాన్ని తన వద్దే ఉంచుకోవాలని అనుకున్నానని, కానీ అమెరికా ప్రభుత్వ నిబంధనలు, దాని భారీ విలువల కారణంగా చివరికి దానిని వెనక్కి ఇచ్చేయాల్సి వచ్చిందని అమెరికా మాజీ ఫస్ట్ లేడీ డాక్టర్ జిల్ బైడెన్ వెల్లడించారు. ఈ వారం మార్కెట్లోకి విడుదలైన ఆమె ఆత్మకథ 'వ్యూ ఫ్రమ్ ద ఈస్ట్ వింగ్: ఎ మెమోయిర్' పుస్తకంలో వైట్ హౌస్ జీవితం, విదేశీ పర్యటనల్లో వచ్చే బహుమతులపై ఉండే కఠినమైన నిబంధనల గురించి ఆమె పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. 2023 జూన్‌లో ప్రధాని మోదీ అమెరికాలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో ఆయన జిల్ బైడెన్‌కు భారతదేశంలో స్వదేశీ సాంకేతికతతో తయారు చేసిన 7.5 క్యారెట్ల కృత్రిమ వజ్రాన్ని బహుమతిగా ఇచ్చారు. "ఆ వజ్రం చాలా అద్భుతంగా ఉంది. ల్యాబ్-గ్రోన్ వజ్రాల తయారీలో భారత్ సాధించిన ప్రగతికి అది ఒక ప్రతిరూపం. ఆ గిఫ్ట్ నన్ను ఎంతగానో ఆకర్షించింది" అని జిల్ బైడెన్ తన పుస్తకంలో రాసుకొచ్చారు. అమెరికా నైతిక నిబంధనల ప్రకారం వైట్ హౌస్ అధికారిక హోదాలో అందుకునే ఏ బహుమతి అయినా వ్యక్తిగత సొత్తు కాదు, అది అమెరికా ఫెడరల్ ప్రభుత్వానికే చెందుతుంది. అయితే, సదరు బహుమతిని మార్కెట్ ధర చెల్లించి సొంతం చేసుకునే అవకాశం ఉంటుంది. "ఈ వజ్రం తన సొంత ఊరిలో 2,500 డాలర్ల (దాదాపు రూ. 2 లక్షలు)తో తయారైందని, దానికి సంబంధించిన బిల్లు కూడా ఉందని ప్రధాని మోదీ నాతో చెప్పారు. దాంతో, అంత తక్కువ ధర అయితే నేనే డబ్బులు కట్టి ఆ వజ్రాన్ని కొనేద్దామని అనుకున్నాను" అని జిల్ బైడెన్ పేర్కొన్నారు. కానీ, ఆమె ప్లాన్ కాస్తా అమెరికా స్టేట్ డిపార్ట్‌మెంట్ వాల్యుయేషన్‌తో మారిపోయింది. అమెరికా అధికారులు ఆ వజ్రాన్ని పరిశీలించి దాని విలువ ఏకంగా 20,000 డాలర్లు (సుమారు రూ. 16.6 లక్షలు) గా నిర్ధారించారు. మోదీ చెప్పిన ధర కంటే అధికారులు కట్టిన విలువ చాలా ఎక్కువగా ఉండటంతో ఆమె ఆ వజ్రాన్ని సొంతంగా కొనాలనే ఆలోచనను విరమించుకున్నారు. ఆ తర్వాత నిబంధనల ప్రకారం ఆ వజ్రాన్ని కేవలం అధికారిక వేడుకల కోసం అద్దెకు తీసుకునే వెసులుబాటు ఉండటంతో.. జిల్ బైడెన్ దాన్ని ఒక ఉంగరంలో చేయించుకుని వైట్ హౌస్ ఈవెంట్లలో ధరించారు. అయితే, బైడెన్ ప్రభుత్వం ముగిసి వైట్ హౌస్ నుంచి బయటకు వచ్చేటప్పుడు ఆ ఉంగరాన్ని తిరిగి ప్రభుత్వ స్టోరేజ్ రూమ్‌కు అప్పగించినట్లు ఆమె తెలిపారు. ఇదే సందర్భంలో ఫ్రెంచ్ ఫస్ట్ లేడీ బ్రిగిట్టే మాక్రాన్ ఇచ్చిన బ్రాస్‌లెట్ ధర తక్కువగా ఉండటంతో తానే సొంత డబ్బులు పెట్టి కొనుక్కున్నానని, ఉక్రెయిన్ ఇచ్చిన ఒక బ్రోచ్ విలువను అధికారులు 14,063 డాలర్లుగా తేల్చారని జిల్ బైడెన్ తన పుస్తకంలో గుర్తు చేసుకున్నారు.

# ముదిరాజ్ జర్నలిస్టులకు భరోసా: నీలకంఠం ముదిరాజ్

**జర్నలిస్ట్ కురాకుల నర్సింగ్ రావుకు పరామర్శ**

**ఏ సమయంలోనైనా ఫోన్ చేయవచ్చని సూచన**

**ఎలాంటి ఆందోళన చెందవద్దని భరోసా**

**ముదిరాజ్ జర్నలిస్ట్‌లకు అండగా ఉంటానన్న నీలకంఠం ముదిరాజ్**



హైదరాబాద్, నవతరం: తెలంగాణ ముదిరాజ్ జర్నలిస్ట్ సంఘం జర్నలిస్ట్ సభ్యుడు కురాకుల నర్సింగ్ రావు అనారోగ్య కారణంగా ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో అడ్మిట్ అయినారని తెలుసుకొని ఆ ప్రైవేట్ హాస్పిటల్ కి శనివారం రాత్రి 12 గంటల సమయంలో హాస్పిటల్ కి వెళ్లి నర్సింగ్ రావును పరామర్శించారు తెలంగాణ ముదిరాజ్ జర్నలిస్ట్ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చింతల నీలకంఠం ముదిరాజ్. ఈ సందర్భంగా నర్సింగ్ రావు కు భరోసనిస్తూ... ఎలాంటి భయాందోళనలకు గురి కావొద్దు, నీకు ముదిరాజ్ జర్నలిస్ట్ సంఘం అండగా ఉంటుందని భరోసా ఇస్తూ ఏ అవసరం వచ్చినా అర్ధరాత్రి అని చూడకుండా ఫోన్ చేసి తెలియజేయాలని ఆయనకు సూచించారు. ఏ క్షణం ఎలాంటి చిన్న అవసరం ఉన్న తనకు అండగా తెలంగాణ ముదిరాజ్ జర్నలిస్ట్ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా ఉన్నటువంటి చింతల నీలకంఠం భరోసా ఇస్తూ ఒకవేళ రేపు తాను అందుబాటులో లేకపోతే తెలంగాణ ముదిరాజ్ జర్నలిస్ట్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయిని శ్రీనివాస్ ముదిరాజును తన వద్దకు పంపిస్తానని చెప్పి ఆయనకు భరోసానిచ్చారు. ఎలాంటి భయాందోళనలకు గురి కావద్దని ఎలాంటి చిన్న సమస్య వచ్చినా ఎప్పుడైనా తనకు ఫోన్ చేసి చెప్పవచ్చని హాస్పటల్ సిబ్బంది కూడా తెలియజేశారు. నర్సింగరావు ఎలాంటి భయాందోళనలకు గురి కాకుండా ధైర్యంగా ఉండాలని ఆయనకు భరోసానిచ్చారు.



# కొరియాలో ఉద్యోగం అంత కష్టమా?

**దక్షిణ కొరియాలో ఉద్యోగానికి రావొద్దంటూ భారత యువతి హెచ్చరిక**

**అక్కడి కఠినమైన కార్పొరేట్ పని సంస్కృతిపై వీడియోతో వెల్లడి**

**పని గంటల తర్వాత కూడా ఉండాలని, పార్టీలకు రావాలని ఒత్తిడి ఉంటుందని వివరణ**

**కే-డ్రామాల్లోని ఆదర్శాలకు, వాస్తవాలకు సంబంధం లేదని స్పష్టం**

**సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న యువతి వీడియో**

దక్షిణ కొరియాలో ఉద్యోగం చేయాలనుకుంటున్న భారతీయులను హెచ్చరిస్తూ ఓ యువతి పోస్ట్ చేసిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తోంది. అక్కడి కార్పొరేట్ ప్రపంచంలో ఎదురయ్యే కఠినమైన సవాళ్లను వివరిస్తూ, ఉద్యోగం కోసం కొరియాకు రావద్దని ఆమె సూచించింది. స్వర్ణిమ్ సింగ్ అనే ఈ యువతి, తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఈ వీడియోను పంచుకుంది. కొరియాలోని కంపెనీలలో పని గంటలు ముగిసినా, ఆలస్యంగా ఇంటికి వెళ్లాలనే నిబంధన ఉంటుందని స్వర్ణిమ్ తెలిపింది. అలా ఎక్కువ సేపు పనిచేయడమే నిబద్ధతకు చిహ్నంగా భావిస్తారని ఆమె వివరించింది. దీనికి తోడు, పై అధికారుల పట్ల నడుచుకోవాల్సిన తీరు, తప్పనిసరిగా హాజరుకావాల్సిన టీమ్ డిన్నర్లు వంటి అనేక ఒత్తిళ్లు ఉంటాయని పేర్కొంది. ఇలాంటి పార్టీలకు హాజరుకాకపోతే, వారిని సమస్యాత్మక వ్యక్తులుగా చూస్తారని ఆమె వెల్లడించింది. "మీరు భారతీయులై ఉండి, కొరియాకు రావాలని అనుకుంటే, నేను చెప్పేది ఒక్కటే.. రావద్దు" అని ఆమె తన వీడియోలో స్పష్టంగా చెప్పింది. ప్రస్తుతం పోటీ పెరిగిపోవడం, ఉద్యోగావకాశాలు తగ్గడం, స్వల్పకాలిక కాంట్రాక్టులపై పనిచేసే విదేశీయులకు ఉద్యోగ సంతృప్తి లేకపోవడం వంటి కారణాలను ఆమె ప్రస్తావించింది. కొరియన్ డ్రామాలలో చూపించే ఆదర్శవంతమైన జీవితానికి, క్షేత్రస్థాయిలోని వాస్తవాలకు చాలా తేడా ఉంటుందని ఆమె హెచ్చరించింది. అయితే, అన్ని కార్యాలయాల్లోనూ ఇలాగే ఉండదని, కానీ చాలా కంపెనీలలో ఇది ఒక సాధారణ సాంస్కృతిక నియమమని ఆమె తన పోస్ట్ క్యాప్షన్‌లో తెలిపింది. ఈ వీడియోకు వేలాదిగా వ్యూస్, కామెంట్లు వస్తున్నాయి. చాలామంది ఆమె అభిప్రాయంతో ఏకీభవిస్తూ, కొరియాలో పనిచేయాలనే ఆలోచనను పునఃపరిశీలించుకుంటామని చెబుతున్నారు.

# పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు

**అరబిందో, అపిటోరియా ఫార్మా అసోసియేట్ వైస్ ప్రసిడెంట్ శ్రీధర్ సూరత్**





కుత్బుల్లాపూర్, నవతరం: పర్యావరణాన్ని కాపాడుకుంటేనే మన భవిష్యత్తు భద్రంగా ఉంటుందని, అకాల వర్షాలు, తీవ్రమైన వేడిగాలులు ప్రకృతి విధ్వంసానికి సంకేతాలని అరబిందో, అపిటోరియా ఫార్మా అరబిందో, అపిటోరియా ఫార్మా అసోసియేట్ వైస్ ప్రసిడెంట్ శ్రీధర్ సూరత్ అన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలోని గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని అపిటోరియా ఫార్మా వ యూనిట్ 2 లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని ఆయన మొక్కలు నాటి నీరు పోశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగానే కాకుండా సమయం కుదిరినప్పుడల్లా ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. మానవ మనుగడకు మొక్కలు ఎంతో అవసరమన్నారు. మొక్కలు మనకు ఆహారం, గాలి, నీరు మంచి వాతావరణాన్ని అందిస్తాయన్నారు. మొక్కలు మనకెంతో మేలు చేస్తాయన్నారు. మనం తినే ఆహారం, పీల్చే గాలి, మన ఆరోగ్యం, ఆనందం ,శ్రేయస్సు కోసం ప్రకృతిపై ఆధారపడి ఉంటామన్నారు. ప్రకృతి మన జీవనానికి ఎంతో అవసరం. మొక్కలు జంతువులు , ఇతర జీవులు పర్యావరణ వ్యవస్థలో ముఖ్యమైన భాగాలు. వాటిని రక్షించడం ద్వారా మనం పర్యావరణ వ్యవస్థ సమతుల్యతను కాపాడుకోవచ్చు అన్నారు. పర్యావరణం మనిషి మనుగడకు ఎంతో అవసరం. మనం ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలంటే పర్యావరణాన్ని కాపాడుకోవాలన్నారు. కానీ మనం చేతులారా వాతావరణాన్ని కాలుష్యం చేస్తున్నామని నీరు, భూమి, గాలి అన్నీ కాలుష్యంగా మారి అనేక రోగాల బారిన పడుతున్నామన్నారు. ఈ కాలుష్య సమస్యల నుండి వాతావరణాన్ని కాపాడడం తన బాధ్యతగా భావించి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం అలవాటు చేసుకోవాలి. ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని తగ్గించుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ హెచ్ ఎస్ సినీయర్ వైస్ ప్రసిడెంట్ తపస్ సహా,ఈ హెచ్ ఎస్జనరల్ మేనేజర్ అమర్ కూడాలే, అపిటోరియా ఫార్మా యూనిట్ 2 జనరల్ మేనేజర్ వేల్పుల విజయ్ కుమార్,డిప్యూటీ జనరల్ మేనేజర్ అన్ను లక్ష్మినారాయణ, మైంటెనెన్స్ డి జి ఎమ్ ఆకెళ్ళ రవికుమార్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ మాడాలి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# అమెరికాలో మళ్లీ కాల్పుల కలకలం..

# టోలెడో పండుగలో విషాదం

**టోలెడో ఉత్సవంలో శనివారం సాయంత్రం కాల్పులు**

**ఇద్దరు దుండగుల పరస్పర కాల్పుల్లో 12 మందికి గాయాలు**

**గాయపడిన వారిలో పిల్లలు, వృద్ధులు**

**కాల్పుల నేపథ్యంలో మిగిలిన ఫెస్టివల్ కార్యక్రమాల రద్దు**

**పరారీలో ఉన్న నిందితుల కోసం పోలీసులు గాలింపు**



అమెరికాలో తుపాకి సంస్కృతి మరోసారి పడగ విప్పింది. ఒహియో రాష్ట్రంలోని టోలెడో నగరంలో శనివారం సాయంత్రం జరిగిన 'ఓల్డ్ వెస్ట్ ఎండ్ ఫెస్టివల్'లో దుండగులు జరిపిన కాల్పుల్లో కనీసం 12 మంది తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో ఇద్దరి పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ ఘోర ప్రమాదంలో ఇప్పటివరకు ఎలాంటి ప్రాణనష్టం జరగనప్పటికీ, పండుగ వాతావరణంలో ఒక్కసారిగా బుల్లెట్ల వర్షం కురవడంతో జనం ప్రాణాలు చేతబట్టుకుని పరుగులు తీశారు. చారిత్రాత్మక నగరమైన టోలెడోలో 53వ వార్షిక ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. లైవ్ మ్యూజిక్, ఫ్యామిలీ ఈవెంట్లతో కుటుంబాలన్నీ పండుగను ఆస్వాదిస్తున్న తరుణంలో.. సాయంత్రం 5:37 గంటల ప్రాంతంలో డెలావేర్, గ్లెన్‌వుడ్ అవెన్యూల సమీపంలో ఒక్కసారిగా కాల్పుల శబ్దాలు వినిపించాయి. ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు ఒకరిపై ఒకరు పరస్పరం కాల్పులు జరుపుకోగా, అక్కడ గుమిగూడిన సామాన్య ప్రజలు ఈ క్రాస్‌ఫైరింగ్‌లో చిక్కుకున్నట్లు పోలీసులు ప్రాథమిక దర్యాప్తులో గుర్తించారు.

**షూటర్ల కోసం వేట**


సమాచారం అందుకున్న వెంటనే టోలెడో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను రక్షించారు. గాయపడిన వారిలో 14 ఏళ్ల మైనర్ల నుంచి 61 ఏళ్ల వృద్ధుల వరకు ఉన్నారని డిప్యూటీ పోలీస్ చీఫ్ జో హెఫెర్నన్ తెలిపారు. ఘటనా స్థలంలోనే ప్రథమ చికిత్స అందించి, బాధితులను వెంటనే స్థానిక ఆసుపత్రులకు తరలించారు. ఈ హింసాత్మక ఘటన తర్వాత ఉత్సవానికి సంబంధించిన మిగిలిన అన్ని కార్యక్రమాలను రద్దు చేస్తున్నట్లు స్థానిక యంత్రాంగం ప్రకటించింది. కాల్పులకు తెగబడిన నిందితులెవరూ ఇప్పటి వరకు పోలీసులకు చిక్కలేదు. వారు ఘటనా స్థలం నుంచి పరారైనట్లు అధికారులు నిర్ధారించారు. పోలీసులు సంఘటనా స్థలంలోని సీసీటీవీ ఫుటేజీలను, ప్రత్యక్ష సాక్షుల ప్రకటనలను పరిశీలిస్తున్నారు. పండుగకు వచ్చిన వారు తమ మొబైల్స్‌లో తీసిన ఫోటోలు లేదా వీడియోలను దర్యాప్తు కోసం అందించాలని పోలీసులు కోరారు. ఈ ఘోర కాల్పుల ఘటనను ఒహియో గవర్నర్ మైక్ డివైన్ తీవ్రంగా ఖండించారు.

# గ్యాస్ సిలిండర్ ధర రూ. 29 పెంపు..

# 3 నెలల్లో రెండోసారి వాత!

**పెరిగిన ధర నేటి నుంచే అమల్లోకి.. తాజా పెంపుతో ఢిల్లీలో 942కు చేరిన ధర**

**అంతర్జాతీయంగా ఇంధన ధరలు పెరగడమే కారణం.. మార్చిలో సిలిండర్‌పై 60 పెంపు**



దేశంలోని మధ్యతరగతి, సామాన్య కుటుంబాలపై మరోసారి ధరల భారం పడింది. గృహ వినియోగానికి ఉపయోగించే 14.2 కిలోల ఎల్పీజీ వంటగ్యాస్ సిలిండర్ ధరను ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపెనీలు రూ. 29 పెంచుతూ నిర్ణయం తీసుకున్నాయి. ఈ పెంచిన ధరలు ఆదివారం (జూన్ 7) నుంచే దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చాయి. స్థానిక పన్నులు, రవాణా ఖర్చుల ఆధారంగా వివిధ నగరాల్లో ఈ ధరల్లో స్వల్ప మార్పులు ఉండవచ్చు. తాజా పెంపుతో దేశ రాజధాని ఢిల్లీలో సిలిండర్ ధర రూ. 913 నుంచి రూ. 942కి పెరిగింది. గత మూడు నెలల వ్యవధిలో వంటగ్యాస్ ధరలు పెరగడం ఇది రెండోసారి. పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతల కారణంగా అంతర్జాతీయ ఇంధన మార్కెట్లో ముడి చమురు, గ్యాస్ ధరలు భారీగా పెరిగాయి. ముఖ్యంగా భారతదేశానికి గ్యాస్ సరఫరా అయ్యే కీలకమైన హర్మూజ్ జలసంధి మార్గంలో ఏర్పడిన అంతరాయాలు దేశీయ ధరలపై ప్రభావం చూపాయి. ఈ సవరణకు ముందు వరకు చమురు సంస్థలు దేశీయ ఎల్పీజీ విక్రయాలపై సిలిండర్‌కు సుమారు రూ. 703 వరకు నష్టాన్ని భరిస్తూ వచ్చాయని పరిశ్రమ వర్గాలు తెలిపాయి. ఈ తాజా పెంపు తర్వాత కూడా అంతర్జాతీయ కొనుగోలు ధరకు, దేశీయ విక్రయ ధరకు మధ్య ఉన్న వ్యత్యాసం పూర్తిగా భర్తీ కాలేదని తెలుస్తోంది. గత మార్చి నెలలో కూడా సిలిండర్ ధరను రూ. 60 పెంచిన సంగతి తెలిసిందే.

**మండిపోతున్న పెట్రోల్, డీజిల్, సీఎన్‌జీ**

వంటగ్యాస్ మాత్రమే కాకుండా, కొన్ని వారాలుగా ఇతర ఇంధన ధరలు కూడా సామాన్యుడిని బెంబేలెత్తిస్తున్నాయి. మే మధ్య వారం నుంచి ఇప్పటివరకు పెట్రోల్, డీజిల్ ధరలు లీటరుకు రూ. 7.50 వరకు పెరగ్గా, కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ ధరలు కిలోకు రూ. 6 వరకు పెరిగాయి. ఇంత పెరిగినప్పటికీ, ఆయిల్ కంపెనీలు ఇంకా పెట్రోల్‌పై లీటరుకు రూ. 11, డీజిల్‌పై రూ. 33.6 చొప్పున నష్టాన్ని భరిస్తున్నట్టు సమాచారం. ఈ వరుస ధరల పెంపు దేశంలోని కోట్ల మంది గృహిణుల నెలవారీ బడ్జెట్‌ను తలకిందులు చేస్తోంది. ప్రధాన మంత్రి ఉజ్వల యోజన (పీఎంయూవై) లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి నేరుగా బ్యాంక్ ఖాతాల్లోకి రాయితీ (డీబీటీ) జమ అవుతున్నప్పటికీ, రాయితీ లేని సాధారణ వినియోగదారులు మాత్రం ఈ భారాన్ని పూర్తిగా మోయక తప్పడం లేదు. దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించుకునేందుకు ప్రభుత్వం పైప్డ్ నేచురల్ గ్యాస్ వంటి ప్రత్యామ్నాయాలను ప్రోత్సహిస్తున్నప్పటికీ, అంతర్జాతీయ మార్కెట్ హెచ్చుతగ్గులు సామాన్యుడి జేబుకు చిల్లు పెడుతూనే ఉన్నాయి.

# తులసి మొక్క వాడిపోతుందా..? రోజులకు ఇలా చేస్తే పచ్చగా మారిపోతుంది..!



తులసి మొక్క సంరక్షణకు పెరుగు నీటి ద్రావణం చిట్కా సోషల్ మీడియాలో వైరల్, సరైన మోతాదులో పెరుగు నేల నాణ్యత, వేర్లు, ఆకుల పెరుగుదల మెరుగుపరుస్తుందని నిపుణుల సూచన దహీ మేం కైల్శియమ, ప్రోటీన ఔర అచ్ఛే బైక్టీరియా పాఏ జాతే హైం, జో మిట్టీ కీ గుణవత్తా సుధారనే మేం మదద కరతే హైం. అగర సహీ మాత్రా మేం ఇసకా ఇస్తేమాల కియా జాఏ, తో తులసీ కే పౌధే కీ గ్రోథ తేజ హో సకతీ హై. ఇసకే లిఏ ఏక చమ్మచ తాజా దహీ కో ఏక మగ పానీ మేం అచ్ఛీ తరహ మిలాకర పతలా ఘోల తైయార కరేం. ఫిర ఇస ఘోల కో 15 సే 20 దిన మేం ఏక బార పౌధే కీ మిట్టీ మేం డాలేం. ఇంట్లో తులసి మొక్క పచ్చగా, దట్టంగా పెరిగితే ఆ ఇంటికే ప్రత్యేకమైన అందం వస్తుంది. కానీ చాలా మందికి తులసి మొక్క కొద్ది రోజులకే వాడిపోవడం, ఆకులు రాలిపోవడం, పెరుగుదల ఆగిపోవడం వంటి సమస్యలు ఎదురవుతుంటాయి. ఇలాంటి సమయంలో ఇంట్లోనే సులభంగా చేసే ఒక చిన్న చిట్కా ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అదే పెరుగుతో తులసి మొక్కను సంరక్షించే పద్ధతి. దహీ సీధే జ్యాదా మాత్రా మేం డాలనే సే నుకసాన భీ హో సకతా హై. ఇసలిఏ ఇసే హమేశా పానీ మేం మిలాకర హీ ఇస్తేమాల కరనా చాహిఏ. ఇససే మిట్టీ మేం పోషక తత్వ బఢ?తే హైం ఔర పౌధే కీ జడ?ం మజబూత హోతీ హైం. కఈ లోగ దావా కరతే హైం కి ఇస ఉపాయ సే తులసీ కీ పత్తియాం జ్యాదా హరీ ఔర ఘనీ దిఖనే లగతీ హైం. పెరుగులో కాల్షియం, ప్రోటీన్‌తో పాటు నేల నాణ్యతను మెరుగుపరచే మంచి బ్యాక్టీరియా ఉంటాయి. ఇవి మొక్కలకు సహజ పోషకాలుగా పనిచేస్తాయని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా తులసి మొక్క వేర్లు బలంగా పెరగడానికి పెరుగు సహాయపడుతుందని అంటున్నారు. ఇందుకోసం ఒక టేబుల్ స్పూన్ తాజా పెరుగును ఒక కప్పు నీటిలో బాగా కలిపి పలుచటి ద్రావణంలా తయారు చేయాలి. ఆ తర్వాత ఈ ద్రావణాన్ని ప్రతి 15 నుంచి 20 రోజులకు ఒకసారి తులసి మొక్క మట్టిలో పోయాలి. తులసీ కే పౌధే కో సహీ ధూప మిలనా భీ బేహద జరూరీ మానా జాతా హై. ఏక్సపర్ట్స కహతే హైం కి తులసీ కో రోజ కమ సే కమ 4 సే 5 ఘంటే ధూప మిలనీ చాహిఏ. అగర పౌధా హమేశా ఛాంవ మేం రహేగా, తో ఉసకీ గ్రోథ ధీమీ హో సకతీ హై. వహీం జరూరత సే జ్యాదా పానీ దేనా భీ నుకసానదాయక సాబిత హో సకతా హై. మిట్టీ సూఖీ లగే తభీ పానీ దేనా బేహతర మానా జాతా హై. అయితే పెరుగును నేరుగా ఎక్కువ పరిమాణంలో మట్టిలో పోయడం మాత్రం ప్రమాదకరమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. తప్పనిసరిగా నీటితో కలిపి మాత్రమే ఉపయోగించాలని సూచిస్తున్నారు. సరైన మోతాదులో ఉపయోగిస్తే నేలలో పోషకాలు పెరిగి, మొక్క వేగంగా పెరగడంతో పాటు ఆకులు మరింత పచ్చగా, దట్టంగా మారుతాయని చెబుతున్నారు. కఈ ఘరోం మేం లోగ తులసీ కే గమలే మేం చాయపత్తీ, గోబర ఖాద ఔర కేలే కే ఛిలకే కా ఇస్తేమాల భీ కరతే హైం. లేకిన ఏక్సపర్ట్స సలాహ దేతే హైం కి కిసీ భీ ఘరేలూ ఖాద కా సీమిత మాత్రా మేం హీ ఇస్తేమాల కరేం. జ్యాదా ఖాద డాలనే సే పౌధే కీ జడ?ం ఖరాబ హో సకతీ హైం. చాలా ఇళ్లలో తులసి మొక్కలకు టీ పొడి, ఆవు పేడ, అరటి తొక్కలు వంటి సహజ ఎరువులను కూడా ఉపయోగిస్తుంటారు. అయితే ఇంట్లో తయారుచేసే ఎరువులైనా మితంగా వాడాలని తోటపని నిపుణులు సూచిస్తున్నారు. అధికంగా ఎరువులు వేస్తే మొక్క వేర్లు దెబ్బతిని పెరుగుదల పూర్తిగా ఆగిపోయే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. తులసీ కీ దేఖభాల సే జుడ?ీ దేసీ జుగాడ? ఖూబ వాయరల హో రహే హైం. లోగ అపనే ఘర కీ హరీ-భరీ తులసీ కీ తస్వీరేం శేయర కర రహే హైం ఔర దహీ వాలే ఇస ఉపాయ కో కాఫీ అసరదార బతా రహే హైం. అగర ఆపకే ఘర కీ తులసీ భీ సూఖనే లగీ హై యా ఉసకీ గ్రోథ రుక గఈ హై, తో యహ ఆసాన తరీకా ఆపకే కాఫీ కామ ఆ సకతా హై.

# రాగి పాత్రలు నల్లగా మారాయా?.. ఈ 5 చిట్కాలతో కొత్తవాటిలా మెరిసిపోతాయ్!



రాగి పాత్రలపై నలుపు రంగు, మచ్చలు, తుప్పు వంటి పొరలు ఏర్పడి వాటి అందం, మెరుపు తగ్గిపోతుంది. చాలామంది ఈ మురికిని తొలగించడానికి ఖరీదైన కెమికల్ క్లీనర్లను ఉపయోగిస్తారు. కానీ ఇంట్లోనే అందుబాటులో ఉండే కొన్ని సాధారణ వస్తువులతో రాగి పాత్రలను సులభంగా కొత్తవాటిలా మెరిపించవచ్చు. రాగి పాత్రలు మన భారతీయ సంప్రదాయంలో ప్రత్యేక స్థానం కలిగి ఉన్నాయి. వందల సంవత్సరాలుగా రాగి గ్లాసులు, లోటాలు, పాత్రలను ఉపయోగిస్తూ వస్తున్నారు. ముఖ్యంగా రాత్రంతా రాగి పాత్రలో నీటిని నిల్వ ఉంచి ఉదయం తాగడం ఆరోగ్యానికి మంచిదని పెద్దలు చెబుతుంటారు. రాగి పాత్రల్లో ఉండే కొన్ని సహజ గుణాలు శరీరానికి మేలు చేస్తాయని నమ్మకం. అయితే కాలక్రమేణా రాగి పాత్రలపై నలుపు రంగు, మచ్చలు, తుప్పు వంటి పొరలు ఏర్పడి వాటి అందం, మెరుపు తగ్గిపోతుంది. చాలామంది ఈ మురికిని తొలగించడానికి ఖరీదైన కెమికల్ క్లీనర్లను ఉపయోగిస్తారు. కానీ ఇంట్లోనే అందుబాటులో ఉండే కొన్ని సాధారణ వస్తువులతో రాగి పాత్రలను సులభంగా కొత్తవాటిలా మెరిపించవచ్చు. చింతపండు కూడా రాగి పాత్రల శుభ్రతకు ఎంతో ఉపయోగపడుతుంది. చింతపండును కొద్దిసేపు నీటిలో నానబెట్టి పేస్ట్‌లా చేసి పాత్రపై రాసి మృదువుగా రుద్దాలి. చింతపండులోని సహజ ఆమ్లం పాత మచ్చలను కూడా తొలగించడంలో సహాయపడుతుంది. ముఖ్యంగా చాలా కాలంగా ఉపయోగిస్తున్న రాగి పాత్రలకు ఈ పద్ధతి మంచి ఫలితాన్ని ఇస్తుంది.



# అరటి ఆకుల్లో భోజనం చేయడం వెనుక ఇంత కథ ఉందా..

దక్షిణ భారతదేశంలో అనేక ప్రాంతాల్లో ఇప్పటికి అరటి ఆకుల్లో భోజనం చేస్తుంటారు. అత్యాధునిక సాంకేతిక యుగంలో పెళ్లిళ్లలో లేదా హోటళ్లతో పాటు దేవాలయాల్లో కూడా అరటి ఆకులనే ఎక్కువగా ఉపయోగిస్తారు. అల్పాహారం, ఆహారం అరటి ఆకులో తినడం సెంటిమెంట్ మాత్రమేనా లేక సైంటిఫిక్ రీజన్ ఉందా ..? అరటి ఆకులో తింటే ఏమౌతుందో తెలుసుకోండి. దక్షిణ భారతదేశంలో అరటి ఆకులపై భోజనం చేయడం అనేది ఆరోగ్యం, పర్యావరణహితం, సంస్కృతి ఒక విశిష్టమైన కలయికగా పరిగణించబడుతుంది. వేడి ఆహారాన్ని ఆకుపై వడ్డించినప్పుడు, ఆకులలో ఉండే పాలీఫెనాల్స్ వంటి సహజ యాంటీ-ఆక్సిడెంట్లు ఆహారంలోకి శోషించబడతాయి. ఇవి జీర్ణక్రియకు , ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఈ సంప్రదాయం రసాయన రహితమైనదిగా, పర్యావరణ అనుకూలమైనదిగా పరిగణించబడుతుంది. పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుంది. దీనితో పాటు, ఇది ఆతిథ్యానికి , శ్రేయస్సుకు కూడా ఒక చిహ్నం.ఆకులను పరచడం, కడగడం, మడవడం వంటి ప్రక్రియతో సాంస్కృతిక మర్యాద కూడా ముడిపడి ఉంది. అరటి ఆకులో భోజనం , టిఫిన్ చేయడం వల్ల కలిగే లాభాలను న్యూస్18 గుజరాత్ ఈ కథనంలో పేర్కొంది.

# బంగాళదుంపలు ఉడికించేటప్పుడు ఈ తప్పు చేస్తున్నారా? తొక్క సులభంగా రావాలంటే ఇలా చేయండి!



ఆలుగడ్డలను ఉడికించే సమయంలో కొన్ని చిన్న చిట్కాలు పాటిస్తే వాటి రుచి, టెక్స్చర్ మరింత అద్భుతంగా మారుతాయని నిపుణులు చెబుతున్నారు. భారతీయ వంటింట్లో అత్యంత ఎక్కువగా ఉపయోగించే కూరగాయల్లో బంగాళదుంపకు ప్రత్యేక స్థానం ఉంది. ముఖ్యంగా పిల్లలు ఉన్న ఇళ్లలో అయితే వారానికి కనీసం ఒకసారి అయినా బంగాళదుంపతో వంటకం తప్పకుండా చేస్తుంటారు. ఆలూ ఫ్రై, కర్రీ, పరాటా, చాట్, స్నాక్స్, సాండ్‌విచ్‌లు.. ఇలా ఎన్నో రకాల వంటల్లో బంగాళాదుంపను ఉపయోగిస్తారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ రుచిని అందించే ఈ కూరగాయ దాదాపు ప్రతి ఇంట్లో ఫేవరెట్ ఫుడ్‌గా మారిపోయింది. భారతీయ వంటింట్లో అత్యంత ఎక్కువగా ఉపయోగించే కూరగాయల్లో బంగాళదుంపకు ప్రత్యేక స్థానం ఉంది. ముఖ్యంగా పిల్లలు ఉన్న ఇళ్లలో అయితే వారానికి కనీసం ఒకసారి అయినా బంగాళదుంపతో వంటకం తప్పకుండా చేస్తుంటారు. ఆలూ ఫ్రై, కర్రీ, పరాటా, చాట్, స్నాక్స్, సాండ్‌విచ్‌లు.. ఇలా ఎన్నో రకాల వంటల్లో బంగాళాదుంపను ఉపయోగిస్తారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ రుచిని అందించే ఈ కూరగాయ దాదాపు ప్రతి ఇంట్లో ఫేవరెట్ ఫుడ్‌గా మారిపోయింది. అయితే బంగాళదుంపలను ఉడికించే సమయంలో చాలామంది ఒక సమస్యను ఎదుర్కొంటుంటారు. కొన్ని సార్లు అవి సరిగ్గా ఉడకవు, మరికొన్ని సార్లు తొక్క సులభంగా రాదు. ఇంకొన్ని సందర్భాల్లో బంగాళదుంప రుచి అంతగా ఉండదు. కానీ వంట నిపుణుల ప్రకారం.. బంగాళదుంపలను ఉడికించే సమయంలో కొన్ని చిన్న చిట్కాలు పాటిస్తే వాటి రుచి, టెక్స్చర్ మరింత బాగా వస్తాయని చెబుతున్నారు. ముఖ్యంగా బంగాళదుంపలు ఉడికించే నీటిలో కొద్దిగా ఉప్పు వేయడం చాలా సింపుల్ కానీ ఉపయోగకరమైన టిప్‌గా భావిస్తున్నారు. నీటిలో ఉప్పు కలపడం వల్ల ఆ ఉప్పు బంగాళదుంపలోకి స్వల్పంగా చేరి రుచిని పెంచుతుంది. ముఖ్యంగా చాట్, కర్రీ లేదా స్నాక్స్ కోసం ఉపయోగించే బంగాళదుంపలకు ఇది చాలా బాగా పనిచేస్తుంది. అలాగే ఉప్పు కారణంగా బంగాళదుంప తొక్క కొద్దిగా సడలిపోవడంతో ఉడికిన తర్వాత తొక్క తీయడం చాలా సులభంగా మారుతుంది. పెద్ద పరిమాణంలో ఉన్న బంగాళదుంపలకు ఈ టిప్ మరింత బాగా ఉపయోగపడుతుందని చెబుతున్నారు. ఇక మరొక ఆసక్తికరమైన చిట్కా ఏమిటంటే.. బంగాళదుంపలను ఉడికించే సమయంలో కుక్కర్‌లో ఒక టీస్పూన్ నూనె వేయడం. ఇలా చేయడం వల్ల బంగాళదుంపపై పలుచని పొర ఏర్పడి ఉడికిన తర్వాత తొక్క సులభంగా ఊడిపోతుంది. అంతేకాదు, బంగాళదుంపలు పూర్తిగా మెత్తగా అయి విరిగిపోకుండా ఉంటాయి. ముఖ్యంగా టిక్కీలు, చాట్‌లు లేదా సలాడ్స్ కోసం బంగాళదుంప ఆకారం అలాగే ఉండాలి అనుకునేవారికి ఈ టిప్ బాగా ఉపయోగపడుతుంది. కొంతమంది అయితే బంగాళదుంపలు ఉడికించే నీటిలో కొద్దిగా నిమ్మరసం కలుపుతుంటారు. నిమ్మలో ఉండే స్వల్ప పులుపు బంగాళదుంప రుచిని మరింత బాగు చేస్తుందని చెబుతున్నారు. అలాగే ఉడికిన తర్వాత వాటి రంగు మారకుండా ఉండటానికి ఇది సహాయపడుతుంది. ముఖ్యంగా సలాడ్స్ లేదా స్నాక్స్ తయారు చేసే సమయంలో ఈ చిట్కా ఉపయోగకరంగా ఉంటుందని వంట నిపుణులు చెబుతున్నారు. ఇక చాలా మందికి తెలియని మరో ప్రత్యేక టిప్ బిర్యానీ ఆకు లేదా బే లీఫ్ ఉపయోగించడం. బంగాళదుంపలను ఉడికించే సమయంలో కుక్కర్‌లో ఒకటి లేదా రెండు బిర్యానీ ఆకులు వేస్తే.. వాటి నుంచి వచ్చే స్వల్ప సువాసన బంగాళదుంపలకు చేరుతుంది. దీంతో కర్రీలు, పులావ్‌లు లేదా మసాలా వంటకాల్లో బంగాళదుంప రుచి మరింత ప్రత్యేకంగా ఉంటుంది. వంటకు మంచి అరోమా రావాలని అనుకునేవారు ఈ చిట్కాను ఎక్కువగా పాటిస్తుంటారు.



Navataram Telugu Daily Owned and Published by Sirigiri Varadaraju, RNI No: APTEL/2018/76747,
Dr. Narsimlu Yellampally - Bureau Chief, Telangana, 9618907705, email: pressmanbharat@gmail.com, Telangana State
Corporate Office: Plot No. A/9, Phase -1, Alwyn Colony, Kukatpally, Hyderabad - 72, Telangana, India. website: https://navatharam.com